## ఆడమిల్లిలో సుపరిపాలపై తొలి అడుగు



**దెందులూరు జులై 28 నవభూమి :** ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం, ఆడమిల్లి పంచాయతీలో పంచాయతీ గ్రామ సర్పంచ్ గూడపాటి కేశవరావు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి, గడిచిన సంవత్సర కాలంలో, తెలుగుదేశం ప్రభుత్వం యొక్క పరిపాలన గురించి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పథకాల పట్ల, మరియు ఏడాది పరిపాలన పట్ల ప్రజలందరూ సానుకూలంగా స్పందించి కూటమి ప్రభుత్వాన్ని అభినందించారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సుమారు 300 కుటుంబాలను సందర్శించడం జరిగిందని సర్పంచ్ కేశవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో .ఆడమిల్లి సర్పంచ్ గూడపాటి.కేశవరావు,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జుజ్జూరి.బాబ్జి, నరాల రామకృష్ణ కాట్రు.సుశ్వేశ్వరరావు, తానేటి. సత్తయ్య, మద్దిపాటి.నాగ వెంకట సత్యనారాయణ,మద్దిపాటి రామ్మోహనరావు,రాణి మేకల మోహన్ రావు,తూంపాటి.అబ్రహం, జువ్వాల.మాణిక్యాలరావు,బొప్పన.త్రినాధరావు,పారేపల్లి.వేణు,కనసాని.రాధాకృష్ణ, మరీదు.రమేష్,జాలపర్తి.సత్యనారాయణ,కాసగాని. బలరామకృష్ణ,కమ్మ నాగేశ్వరరావు,నల్లమిల్లి. సత్యనారాయణ,రాచకొండ. సాయిబాబా,తిరువీధి. శ్రీనివాసరావు,వేముల.మోహన్,గూడపాటి. భుజంగరావు,చేకుర్తి.స్వామి, కనసాని.శ్రీనివాసరావు, భారతాల.రాజు,తానేటి. జయరాజు,టోకూరి.ప్రభాకర్ రావు,వీరంకి.నాగేశ్వరరావు,జంపాల. సత్యనారాయణ, పలగాని. లక్ష్మణరావు, నిజ పరుపు.లోకేష్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొప్పాకలో వాటర్ ట్యాంక్ నిర్మాణం

### కొప్పాకలో తీరనున్న తాగునీటి సమస్య



**దెందులూరు జులై 28 నవభూమి :** గ్రామాల్లో సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ నిత్యం పనిచేస్తూ ఉంటారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచినేని శ్రీనివాసరావు అన్నారు.దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో గత కొంతకాలంగా మంచినీటి కొరత సమస్యతో బాధపడుతున్న గ్రామ ప్రజలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాలు మేరకు కొప్పాకలో సుమారు 60 వేల లీటర్ల మంచినీళ్ల వాటర్ ట్యాంకును వెంటనే ఏర్పాటు చేయాలని చింతమనేని ప్రభాకర్ ఆదేశించిన నేపథ్యంలో ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సుమారు రూ 28 లక్షల రూపాయల వ్యయం ఖర్చు అవుతుందని కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకులు రాయన్న పాలెం గ్రామానికి చెందిన మంచినేని శ్రీనివాసరావు అన్నారు. కొప్పాకులో ఉన్న మంచినీటి కొరతను తీర్చేందుకు గ్రామస్తులు పడుతున్న అవస్థలను స్వయంగా చూసిన చింతమనేని వెంటనే పనులను ప్రారంభించమని చెప్పిన కొద్ది రోజులలోనే వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను శరవేగంగా సాగిస్తున్నారు. కొప్పాక గ్రామ సర్పంచ్ భాస్కర్ దీక్షిత్. పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ ఈ పనులను దగ్గరుండి చూసుకుంటున్నారు. మరి కొద్ది రోజుల్లోనే కొప్పాక గ్రామ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించనున్నట్లు సర్పంచ్ భాస్కర్ దీక్షిత్, సాయి కృష్ణులు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న మంచినీటి సమస్యను కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొప్పాక గ్రామానికి మంచి రోజులు వచ్చాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గ్రామస్తులు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు చింతమనేని ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రావణ మాసంలో సోమవారం భక్తులతో ఆలయాలు కిటకిట





**దెందులూరు జులై 28 నవభూమి :** శ్రావణమాసం మొదటి సోమవారం కావడంతో దెందులూరు, భీమ డోలు, ఏలూరు రూరల్ మండలాల్లో దొండపాడు, దత్తాశ్రయం తదితర హిందూ దేవాలయాల్లో సర్వ దోష పరిహారక శ్రీ విశ్వేశ్వర స్వామివారికి ప్రత్యేక అలంకరణ అభిషేకాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఏలూరులోని దండపాడు పరిధిలోని దత్తాశ్రయంలో అభయాంజనేయ స్వామిని, వెంకటేశ్వర స్వామి, సాయిబాబా ను పలువురు భక్తులు సర్వ దోష పరిహారక శ్రీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలను భక్తులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే విధంగా తెల్లవారుజామున భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనూజ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. శ్రావణమాసంలో వచ్చే మొదటి సోమవారం గాఢంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు

## నందిగామలో "సుపరిపాలనలో తొలి అడుగు"


### కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**నందిగామ జులై 28 నవభూమి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని రెండవ వార్డులో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతోపాటు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఇందులో భాగంగా నందిగామ పట్టణంలోని 3 కోట్ల 60 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.అనంతరం నందిగామ పట్టణంలోని రెండవ వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి, ఎమ్మెల్యేలు ప్రజలకు వివరించారు.తదనంతరం పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ లో బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్ లో నేతలు మరియు కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## బెయేర్షెబా మినిస్ట్రీస్ వారు నిర్వహిస్తున్న ఉపవాస పండుగలు

- ప్రముఖ దైవజనులు సురేష్ బాబు,జఫన్యాశాస్త్రి,దేవదాసులు ప్రత్యేక ప్రార్థనలు
- క్రైస్తవులతో సందడిగా మారిన వీరభద్రపురంలో ఉపవాస పండుగలు






**దెందులూరు జులై 28 నవభూమి :** ఇరుగుపొరుగు వానికి సహాయం చేస్తూ,ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు యందు భయభక్తులు కలిగి ఆధ్యాత్మిక చింతనతో మంచి మార్గంలో దేవునికి ఇష్టమైన రీతిలో జీవనం కొనసాగించాలని ప్రముఖ దైవజనులు దెందులూరు మండలం సోమవారపు పాడు పంచాయతీ పరిధిలోని వీరభద్రపురం బెయేర్షెబా ప్రార్థన మందిరం బ్రదర్ కే సల్మాన్ రాజు అన్నారు.బెయేర్షెబా మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సాల్మన్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 50 రోజుల ఉపవాస పండుగలు సోమవారం ఉపవాస పండుగలు గత నెల జూన్ 27 తారీకు నుండి ఆగస్టు 15 వరకు ఏలూరు ప్రార్థనా మందిరం నందు జరుగ ఉన్నాయి.ఈ నేపథ్యం లో సోమవారం ఉపవాస పండుగలకు కేరళ రాష్ట్రానికి చెందిన ప్రముఖ దైవజనులు బ్రదర్ సురేష్ బాబు, వైజాగ్ కు చెందిన దైవజనులు టీ జెఫన్యా శాస్త్రి, హనుమాన్ జంక్షన్ కు చెందిన ప్రముఖ దైవజనులు ఎం దేవదాసు, బ్రదర్ కే సాల్మన్ రాజు ఆధ్వర్యంలో సంఘస్థుల కొరకు గ్రామస్తుల కొరకు యువత కొరకు అన్ని రకాల ప్రజల కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఏలూరు జిల్లా వ్యాప్తంగా అనేక మంది క్రైస్తవ విశ్వాసులతో పాటు అనేకమంది దైవజనులు పాల్గొన్నారు. ఈ పండుగలలో వాక్యోపదేశం చేయించి రోగుల కొరకు వ్యాధిగ్రస్తుల కొరకు సమస్యల్లో ఉన్న వారి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ వేడుకలకు దూరప్రాంతాల నుంచి వచ్చి వారు కొరకు వారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయించారు.ఈ వేడుకల గురించి బ్రదర్ సాల్మన్ రాజు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనే మంచి మార్గం వెళ్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు

## కొత్తూరులో సుపరిపాలనపై తొలి అడుగులు

# పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని

- అడుగడుగునా చింతమనేనికి నీరాజనాలు పలికిన గ్రామస్తులు





**దెందులూరు జులై 28 నవభూమి :** తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తుందని దెందులూరు శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర ఫైర్ బ్రాండ్ చింతమనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం దెందులూరు నియోజకవర్గం లోని పెదపాడు మండలం కొత్తూరులో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, కాపు కార్పొరేషన్ ఏపీ స్టేట్ డైరెక్టర్ లావేటి శ్రీనివాసరావు, పెదపాడు మండల టిడిపి అధ్యక్షులు మారడాని రవి, కొత్తూరు రాజు, కొత్తూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో సుపరిపాలన పై తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా ఇంటింటికి తిరిగి సంవత్సరకాలంలో టిడిపి కూటమి ప్రభుత్వం చేసిన పథకాలపై వివరిస్తూ గ్రామంలో పర్యటించారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో-తొలికూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం కొత్తూరు , తాళ్లగూడెం , కొత్త ముప్పర్రు గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నాను. ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు చింతమనేని దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని చింతమనేని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మాజీ ఎంపీపీ మోరు శ్రావణి దశరథ్, బీసీ సెల్ నాయకులు పంది ఆంజనేయులు, తెలుగు యువత నాయకులు గుత్తా అనిల్, కొత్తూరు తాళ్ల గూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గ్రామ కమిటీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జ్వరాల పట్ల ప్రజలందరూ

# అప్రమత్తంగా ఉండండి





**దెందులూరు జులై 28 నవభూమి :** తీవ్రమైన జ్వరము తీవ్రమైన కండరాల నొప్పులు తీవ్రమైన కను గుడ్లు నొప్పులు ఉంటే డెంగ్యూ జ్వరము కావచ్చని వెంటనే వైద్యులను సంప్రదించాలని, డెంగ్యూ కారక దోమ ఎడీస్ దోమ మంచినీటి నిల్వ ప్రాంతాలలో డెంగ్యూ దోమలకు ఆవాసాలని కాబట్టి ప్రజలు ఇంటి లోపల ఇంటి బయట నీటి నిల్వ ప్రాంతాలను వారానికి ఒకసారి లేఖ రెండుసార్లు నీటి నిల్వ లేకుండా చూడాలని నిల్వ పాత్రలు పై కడిగి మూతలు పెట్టుకోవాలని అప్పుడే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను తగ్గించుకోవచ్చన అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు సూచించారు " జాతీయ డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా స్థానిక ద్వారకాతిరుమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నారాయణపురం గ్రామంలో డెంగ్యూ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డెంగ్యూ జ్వరము సాధారణ జ్వరం అని అశ్రద్ధ చేస్తే ప్రాణాపాయమని సూచించారు ఈ సందర్భంగా జే.గోవిందరావు మాట్లాడుతూ మనకు ఎక్కువగా హాని చేసే దోమలు ఇంటి లోపల ఉండే ఫ్రిజ్జువెనక బాక్స్ ల్లోనూ, గ్రైండర్స్ లోనూ ఎయిర్ కూలర్స్లోను ఇంటి బయట నిల్వ ఉండే మంచినీళ్ల తొట్టెల్లోనూ డ్రమ్ముల్లోనూ పూల కుండీల్లోనూ, నూతల్లోను రుబ్బు రోల్ లోను టైర్లు కొబ్బరి బొండాల్లోనూ వర్షపు నీరు నిల్వ ఉండే పల్లపు ప్రాంతాల్లోనూ, పెరుగుతాయి కాబట్టి ప్రజలు ఫ్రైడే డ్రై డే ఆచరించాలని ప్రతి పట్టణ ఆరోగ్య కేంద్రంలోనూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ హెల్త్ సెంటర్ లోనూ ప్రభుత్వ ఆసుపత్రులను డెంగ్యూ పరీక్షలు ఉచితంగా చేస్తారని జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి పరీక్షించుకోవాలని సూచించారు అలాగే ప్రజలు దోమల నిర్మూలనలో భాగస్వాములు కావాలని నీటి నిల్వ ప్రాంతాల్లో వాడేసిన ఇంజన్ ఆయిల్ చల్లాలని సాయంత్ర సమయంలో కిటికీలు వేసుకోవాలని, వేపాకుతో పొగ వేసుకోవాలని దోమతెరలు వాడాలని సూచించారు అనంతరము లంబాడి పేట వీధిలో కరపత్రాలు పంచుతూ , డెంగు నిర్మూలన మనందరి బాధ్యత " దోమల నిర్మూలన మనందరి బాధ్యత, దోమ పుట్టరాదు దోమ కుట్టరాదు, చిన్న కాటు పెద్ద ముప్పు " ఫ్రైడే డ్రై డే ఆచరించాలి నినాదాలుతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ హెల్త్ సూపర్వైజర్ శబరిబాబు, రామకృష్ణ ఆరోగ్య కార్యకర్త స్వరూప,సుజాత, విజయలక్ష్మి, గౌరీ ఆశా కార్యకర్త లు, పంచాయతీ కార్యదర్శి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో

# గ్రామాల్లో పర్యటించిన దెందులూరు ఎమ్మెల్యే

**దెందులూరు జులై 28 నవభూమి:** తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి వాడవాడలా ప్రజలు ఎంతో అభిమానాన్ని చూపుతూ పూలమాలలతో, మహిళల మంగళ హారతులతో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా ప్రజలకు అందించారు. అదేవిధంగా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే అంశాన్ని కూడా తెలుసుకుంటూ వాటిని నమోదు చేసుకుంటూ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలను సైతం జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





## దుర్గమ్మ దసరా ఉత్సవాల షెడ్యూల్ విడుదల

### సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 దసరా ఉత్సవాలు



**దెందులూరు జులై 28 నవభూమి:** సెప్టెంబర్ 22 న బాలత్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమివ్వనున్న దుర్గమ్మ.23 న గాయత్రీ దేవి గా, 24 న అన్నపూర్ణాదేవి గా, 25న కాత్యాయని దేవి గా 26న మహాలక్ష్మి గా, 27న లలితా త్రిపుర సుందరి దేవి గా,28న మహాచండి దేవి గా, 29 న సరస్వతి దేవి గా, 30 న దుర్గాదేవి గా, 1న మహిషాసుర మర్దిని దేవిగా, 2న రాజరాజేశ్వరి దేవి గా భక్తులకు దర్శనమివ్వనున్న దుర్గమ్మ.అక్టోబర్ 2 వ తేదీ 9:30 కు పూర్ణాహుతి తో ముగియనున్న దసరా ఉత్సవాలు.అదేరోజు సాయంత్రం 5 గంటలకు కృష్ణ నది లో హంస వాహన తెప్పోత్సవం..దుర్గగుడి ఈఓ శినా నాయక్.సెప్టెంబర్ 22 నుండి ఇంద్రకీలాద్రి పై దేవి నవరాత్రులు..ఈ సారి 11 రోజులు దసరా జరుగుతుంది..సెప్టెంబర్ 29 వ తేదీ మూలనక్షత్రం రోజున మధ్యాహ్నం 3:30 నుండి 4:30 మధ్య సీఎం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు..

## మధ్యాహ్న భోజన నాణ్యత విషయంలో రాజీ పడవద్దు



**ఒంగోలు నవభూమి బ్యూరో జులై 28:** పుల్లలచెరువు మండలంలోని కొమరోలు నందుగల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎం డి ఖాసిం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యం పరిశీలించారు ఆయనమాట్లాడుతు. పాఠశాల పట్ల నమ్మకం కలిగే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని, ఆసక్తి గల విద్యార్థులను నవోదయ ఎంట్రన్స్ కొరకు శిక్షణ. ఇవ్వాలని, మధ్యాహ్న భోజన నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, గ్రామంలో త%శ%మ పాఠశాల పరిధిలో. చదువు మధ్యలో పిల్లలను పాఠశాలలో ఉండేలా చూసుకోవాలని వాఅన్నారు ఉపాధ్యాయులు బాలాజీ నాయక్, మల్లికార్జున సిఆర్పి హనుమ నాయక్‌కు తగు సూచనలు చేశారు.

## విద్యాలయాల్లో డొక్కా సీతమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి



**మాడుగుల జులై 29 నవభూమి:** రాష్ట్రంలో విద్యాలయాల్లో డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్నం భోజనం పథకాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మాడుగుల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి , మన్యం జ్యోతి సేవా సంఘం అధ్యక్షులు మండల సతీష్ సోమవారం మాట్లాడుతూ విద్యాలయాల్లో డొక్కా సీతమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో పాఠశాలలో , కళాశాలలో గురుకుల ఆశ్రమాల లో అన్న క్యాంటీన్లలో డొక్కా సీతమ్మ ఫోటో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. డొక్కా సీతమ్మ ఫోటో పెట్టడం ద్వారా ఆమెకు గౌరవం చెల్లించినట్లు అవుతుందని తెలిపారు.

## బిఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో హెపటైటిస్ దినోత్సవం



**దెందులూరు జులై 28 నవభూమి :** బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో హెపటైటిస్ దినోత్సవం, మరియు ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాలను నిర్వహించటం జరిగింది .హెపటైటిస్ దినోత్సవాన్ని గూర్చి విద్యార్థిని లి%వీ%. నందినీలి మాట్లాడుతూ, "హెపటైటిస్ అంటే లికాలేయవాపులి. ఈ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి హెపటైటిస్ అరికట్టడానికి ప్రతిసం? ఈ దినోత్సవం 28 న నిర్వహిస్తారు. వలన లిసిర్రోసిస్‌లి, లివరక్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుంది. వ్యాధిని నివారించడానికి 3 డోసుల వ్యాక్సిన్ తప్పనిసరి. విద్యార్థులు కాలేయనమునాను ప్రదర్శించారు మరొక దినోత్సవం- అయిన లిప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంలి గూర్చి విద్యార్థి లి%ూ%. బిందుమాధవిలి మాట్లాడుతూ ' ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది, ఆరోగ్యకరమైన వాతావరణం ..ప్రాముఖ్యత సహజ వనరులను రక్షించు కోవటం, వాటిపై అవగాహన కల్పించటం. లిఢిల్లీలోని %జుచీఎ×ూ%లి పర్యావరణ సమాచార వ్యవస్థ ప్రోత్సహిస్తుంది. చెట్లను పెంచటం, నేల కోతను తగ్గించటంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి.విద్యార్థిని లి%ు%. కుమారిలి "వృక్ష నమూనాతో" అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in


## వ్యాపారస్తులకు మునిసిపల్ కమిషనర్ అవగాహన



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్ ను మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ మహమ్మారి వల్ల కలిగే అనర్ధాలు గురించి వివరించారు. కొనుగోలుదారులకు ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల లో కాకుండా గుడ్డ సంచులు మాత్రమే సరుకులను ఇవ్వాలని సూచించారు. నిత్య జీవితంలో ఇప్పటికే అధిక మోతాదులో ప్లాస్టిక్ ను ఉపయోగించామని దానివల్ల భవిష్యత్తులో తీవ్ర అనర్ధాలు మనమే ఎదుర్కొంటాం అని మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ ప్లాస్టిక్ భూమిలో అంతరించిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది అన్నారు. కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్, సెక్రటరీల తో మాట్లాడారు సింగిల్ యూస్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు ఉపయోగించకుండా దుకాణదారులకు అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో నిషేధించే విధంగా కృషి చేయాలని వారికి సూచించారు. ప్లాస్టిక్ పై చేస్తున్న ఈ యుద్ధంలో వ్యాపారస్తులు మరియు పట్టణ ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఏదైనా వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు ఇంటి దగ్గర నుండే గుడ్డ సంచులను తీసుకురావడం వలన కొంతమేర ప్లాస్టిక్ అమ్మకాలను నిర్మూలన చేయవచ్చని ప్రజలను కోరారు. ప్రజాహితం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ఈ ప్లాస్టిక్ మహమ్మారి నిర్మూలన యుద్ధంలో ప్రతి ఒక్కరు కూడా చేయి చేయి కలిపి ప్లాస్టిక్ ను రూపుమాపుదామని ఆకాంక్షించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్ ,సి. హెచ్. కరుణా ,పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముగ్గురికి నిందితులకు జైలు శిక్ష



**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి క్రయ విక్రయాలకు పాల్పడిన ముగ్గురు ముద్దాయిలకు 4 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ గుంటూరు కోర్టు తీర్పు వెలువరించింది. వివరాల్లో కెళితే కర్లపాలెం గ్రామంలోని రాజీవ్ నగర్ రోడ్డులోని మత్స్య మార్కెట్ సమీపంలో ఒక ఇంటిలో దాసరి శ్రీనివాసరావు, తౌకల పిచ్చయ్య (మృతి చెందారు) అను ముద్దాయిలు గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారంతో 2014 సంవత్సరం డిసెంబర్ 30న అప్పటి బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జునరావు, కర్లపాలెం పోలీస్ సిబ్బంది ముద్దాయిలను అరెస్ట్ చేశారు. ముద్దాయిలు ఇచ్చిన సమాచారం ఆధారంగా గంజాయి సరఫరా చేస్తున్న తూర్పు గోదావరి జిల్లా ఏలూరు పట్టణానికి చెందిన గాలం పాపారావు, విశాఖపట్నం జిల్లా రోల్లగుంట మండలం చెన్నగోపాలపట్నం గ్రామంకు చెందిన పోతురాజు అప్పలనాయుడులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వీరి నుండి భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. గుంటూరు ప్రథమ అదనపు జిల్లా న్యాయస్థానంలో కేసు విచారణకు రావడంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, కర్లపాలెం ఎస్సై రవీంద్ర లు కేసు ట్రైలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ, సరైన రీతిలో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులకు తర్ఫీదు ఇవ్వగా కోర్టు విధులు నిర్వహించిన కానిస్టేబుల్ కె.శివాజీ సాక్షులను సకాలంలో కోర్టు వారి ఎదుట హాజరు పరచగా ఏపీపీ బి.కోటేశ్వరరావు సరైన రీతిలో వాదనలు వినిపించినారు. కేసు దర్యాప్తు, సాక్షుల వాంగ్మూలం, పోలీస్ అధికారులు సేకరించిన భౌతిక సాక్షాధారాలు, నిపుణుల నివేదికల ఆధారంగా నాలుగేళ్లు శిక్ష రూ.10,000 నగదు జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణపై పోలీస్ శాఖ శూన్య సహన విధానం పాటిస్తున్నదన్నారు. యువత భవిష్యత్‌ను దెబ్బతీసే గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఎవరైనా కలిగి ఉన్న రవాణా, విక్రయాలకు పాల్పడిన చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గతంలో గంజాయి కేసులలో పట్టుబడిన వారు, వారి ప్రవర్తనను మార్చుకోకుంటే పీడీ చట్టం ప్రయోగించడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. కర్లపాలెం గంజాయి కేసులోని ముద్దాయిలకు జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను, కోర్టు విధులు నిర్వహించే సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## 'నిలువు దోపిడీ'కి చెక్



**కొండపి, నవభూమి:-** పొగాకు వేలం కేంద్రాల్లో వ్యాపారులు, గుమస్తాల చేతివాటానికి చెక్‌పడింది. వారి వసూళ్ల పర్వం నిలిచిపోయింది. కొండపి వేలం కేంద్రంలో పొగాకు కొను గోలుకు రైతుల నుంచి భారీ మొత్తంలో దండుకుంటున్న వైనంపై 'నిలువు దోపిడీ' శీర్షికన శనివారం ప్రచురితమైన కథనం జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పొగాకు రైతులు, రైతు నాయకుల్లో ఇదే అంశం చర్చనీయాంశమైంది. ఈనేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు బోర్డు అధికారులు ఉపక్రమించారు. అన్ని వేలం కేంద్రాల్లోనూ ఈ వ్యవహారం సాగుతు న్నట్లు గుర్తించి తాత్కాలి కంగా ఫుల్‌స్టాప్ పెట్టారు. గుంటూరు పొగాకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్, ఒంగోలు ఆర్‌ఎం రామా రావు శనివారం ఉదయం కొండపి వేలం కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో మాట్లాడారు. వేలం కేంద్రంలో వ్యాపారులు, గుమస్తాలు డబ్బులు వసూలు చేస్తున్న విషయాన్ని పలువురు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఎవ్వరికీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు : బోర్డు కార్యదర్శి రైతులు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని పొగాకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్ సూచించారు. ఈ సందర్భంగా రైతులు పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రైతులతో సమావేశం అనంతరం పొగాకు కంపెనీల ప్రతినిధులు, గుమస్తాలతో అధికారులు భేటీ అయ్యారు. సమావేశంలో బోర్డు విజిలెన్స్ అధికారి రవికాంత్ పాల్గొన్నారు. వేలం నిర్వహణకు ముందు ఒంగోలు ఆర్‌ఎం రామారావు రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అన్ని రకాల బేళ్లను వేలా నికి తీసుకువస్తేనే న్యాయం జరుగుతుం దని సూచించారు. అందరూ లోగ్రేడ్‌లు తీసుకు వస్తే వాటిలో ఎంపిక చేసిన బేళ్లను మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తారన్నారు. మేలు, లోగ్రేడ్ రకాలను వేలానికి ఉంచితే వ్యాపారుల మధ్య పోటీ పెరుగుతుందని చెప్పారు.

## వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ పంపిణీ ప్రారంభం

**ఒంగోలు నవభూమి:-** జిల్లాలో ముంద స్తుగా పౌరసరఫరాల శాఖ ద్వారా దివ్యాంగులు, 65ఏళ్లు పైబడిన వృద్ధులకు రేషన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్డుదారులకు సకాలంలో రేషన్ అందించేందుకు అనేక మార్పులు చేసింది. మొబైల్ వాహనాలను రద్దుచేసి షాపుల ద్వారా రేషన్ పంపిణీని పునఃప్రారంభించింది. దివ్యాంగులు, వృద్దులకు ఐదారు రోజులు ముందుగానే వారి ఇళ్ల వద్దకు వెళ్లి సరుకులు అందిస్తోంది. అందులో భాగంగా ఆగస్టుకు సంబంధించిన రేషన్ పంపిణీ జిల్లాలో శనివారం నుంచి ప్రారంభమైంది, ఈ నెలాఖరు వరకు 78,806 మంది వృద్ధులు, దివ్యాంగులకు అందజేయనున్నారు. మొత్తం 1,392 రేషన్ షాపులు ఉండగా వాటి పరిధిలో వృద్ధులు, దివ్యాంగులు ఎంతమంది ఉన్నారో గుర్తించి ఆయా డీలర్లకు జాబితాలను అందజేశారు. ఆ ప్రకారం సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. డీలర్లు కార్డుదారుని ఇంటి వద్దకు వెళ్లి వేలిముద్రలు తీసుకున్న అనంతరం బియ్యం, ఇతర నిత్యావ సర సరుకులను అందజేయనున్నారు. శనివారం నుంచి ప్రారంభ మైన పంపిణీ కార్యక్రమాన్ని పొదిలిలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పద్మశ్రీ పరిశీలించారు. మొదటి రోజు జిల్లాలో 12,035 (15.27శాతం) మందికి సరుకులు అందించారు.

### 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు

# పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టండి

◆ **ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురము, జూలై 28 నవభూమి బ్యూరో :** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఘనంగా నిర్వహించుటకు పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. సోమవారం అనంతపురము కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నందు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి మలోలతో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో వచ్చే నెల ఆగస్టు 15 న నిర్వహించనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు సంబంధించి సమావేశము నిర్వహించి ఇంచార్జి జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్ట్15 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ నందు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జెండా వందనం, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, కార్యక్రమం నిర్వహణ పూర్తి ఏర్పాట్ల పర్యవేక్షణ, ప్రోటోకాల్ ను అనంతపురము ఆర్డీఓ చూడాలని, తహసీల్దార్ అనంతపురం వారు సీటింగ్ ఏర్పాట్లను తదితర ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డిఎంఅండ్హెచ్‌ఓ, మున్సిపల్ కమిషనర్ పెరేడ్ గ్రౌండ్ నందు పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు ఉండేలా చూడాలని, అగ్నిమాపక శాఖ వారు ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై స్టాల్స్ వ్యవసాయం, ఉద్యానవన శాఖ ఏపీఎంఐపి, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, చేనేత , జౌళి శాఖ, పథక సంచాలకులు డిఆర్డిఏ - వెలుగు, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు సంక్షేమ శాఖలకు చెందిన ఒక పెద్ద స్టాల్ ఏర్పాటు చేయాలని ఇన్చార్జిగా ఎస్.డి.సి, హెచ్ఎన్ఎస్-ఎస్ వారు వ్యవహరిస్తారని తెలిపారు. స్వచ్ఛ్ ఆంధ్రపై మున్సిపల్ మరియు పంచాయతీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, పథక సంచాలకులు డ్వామా, విద్యాశాఖ శకటాలను సంబంధిత శాఖలు



ఏర్పాటు చేయాలన్నారు. కమాండెంట్ ఎన్సిసి వారు ఎన్సిసి స్కౌట్ స్టూడెంట్స్ ను మొబిలైజ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖలు సాధించిన ప్రగతి నివేదికను క్రోడీకరించి స్పీచ్ నోట్ తయారీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ పర్యవేక్షణ సమాచార పౌర సంబంధాల చేయాలని, వివిధ శాఖలలో పనిచేసిన వారి నైపుణ్యాలను గుర్తించి జాబితాను వెంటనే కలెక్టర్ కార్యాలయమునకు పంపించాలన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ వారు నిరంతర పవర్ సప్లై ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవ్వరికి కేటాయించిన పనులను వారు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశం నందు ఆర్డీఓ కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డీఏ పిడి శైలజ, డిఎంహెచ్‌ఓ డా.ఈబి.దేవి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, ఆర్డబ్ల్యుఎస్ ఎస్‌ఈ సురేష్, హౌసింగ్ పిడి శైలజ, డిటిసి వీర్రాజు, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డివిఈఓ వెంకటరమణ నాయక్, మైన్స్ డిడి ఆదినారాయణ, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, డిఈఓ ప్రసాద్ బాబు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్‌ఈ శేషాద్రిశేఖర్, కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్స్ అందచేత

◆ **జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**



**బాపట్ల - నవభూమి :** టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్స్ అందచేత ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయాలని సంపూర్ణ ఆరోగ్యం తోనే చక్కగా జీవించవచ్చని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని భాగమైన జిల్లా క్షయ వ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా లోని క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పదార్థాల పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ ఒక్కొక్క కిట్స్ బాక్స్ లో కిలో కందిపప్పు కిలో రాగి పిండి కిలో గోధుమపిండి కిలో వంట నూనె 30 గుడ్లు కిలో తెల్లసెనగలు కిలో వేరుశనగపప్పు అరకేజీ మినప్పప్పు 1/2 కేజీ పెసరపప్పు అరకేజీ బెల్లం 100 గ్రాములు ప్రోటీన్ పౌడర్ తో కూడిన 11 రకాల పౌష్టికాహార పదార్థాలతో కూడిన కిట్లు కలెక్టర్ క్షయ వ్యాధి గ్రస్తులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో 1056 మంది టీబీ వ్యాధిగ్రస్తులు చికిత్స పొందుతున్నారని వారందరికీ కలెక్టర్ రిలీఫ్ ఫండ్ నుంచి రెండు నెలలకి సరిపోయి పౌష్టికాహార కిట్లు నెలకి ఒకటి చొప్పున అందించనున్నట్లు చెప్పారు. పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు, బాపట్ల జిల్లాలోని అధికారులు, వైద్య అధికారులు, ఎన్ జి ఓ ఎస్, మహిళా సంఘాలు నిక్షయమిత్రాలుగా చేరి టిబి వ్యాధిగ్రస్తులను నెలకు రూ.ఎం 700 , ఆరు నెలలకు రూ.ఎం 4200 విలువగల పౌష్టికాహార కిట్లు అందజేసి దత్తత తీసుకోవాలని సూచించారు. నిక్షయ మిత్ర కి సంబంధించిన మరిన్ని వివరాల కోసం కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేయడమైనది. ఈ సందర్భంగా జిల్లా డిఎంహెచ్ఓ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ జిల్లా లోని 1056 క్షయ వ్యాధిగ్రస్తులకు రెండు నెలలకు సరిపడే 11 రకాల పౌష్టిక ఆహార కిట్స్ ని ఏర్పాటు చేయడంలో చొరవ చూపిన జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రభుత్వ అధికారులు, డిఎంహెచ్ఓ ఎస్ విజయమ్మ , డిస్టిక్ లెప్రసీ టిబి, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ షేక్ మొహమ్మద్ సాదిక్ , జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం సిబ్బంది, బాపట్ల ట్యూబర్క్యులోసిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక సరఫరాకు చర్యలు తీసుకోవాలి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లాలో ఇసుక సరఫరాకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం లో భాగంగా ఐవిఆర్ఎస్ లో ప్రజాభిప్రాయ సేకరణ పై వచ్చిన ప్రతికూలతపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐ విఆర్ఎస్ లో ఇసుక మీ ఇంటి వద్దకు చేర్చడంలో ధరలో మీరు సంతృప్తికరంగా ఉన్నారా అనే విషయంపై వచ్చిన ప్రతికూలత పై ఆయన కమిటీ సభ్యులను ఆరా తీశారు. ఇసుకను ఇంటికి వద్దకు చేర్చుటలో టన్నుకు ఎంత వసూలు చేస్తున్నారో సంబంధిత వివరాలను ఇసుక కొనుగోలు చేసిన వ్యక్తులతో జిల్లా కలెక్టర్ నేరుగా ఫోన్ కాల్ ద్వారా వారి అభిప్రాయమును తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తున్నట్లు వారు జిల్లా కలెక్టర్ వివరించారు. ఇందుకు వారు అసంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో గాజులంక బీచ్ నుండి మాత్రమే ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని, ప్రస్తుతం అక్కడ లారీలు వెళ్ళుటకు ఇబ్బందికర పరిస్థితులు ఉండటం వలన ఇతర ప్రాంతాల నుండి ఇసుకను సరఫరా చేయుటలో ధరలో మార్పు వచ్చిందని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. గాజులలంక బీచ్ నుండి ఇసుక సరఫరాకు దారి మార్గంలో తేమ లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. గాజులంక బీచ్ లో కేవలం 20 వేల టన్నులు మాత్రమే ఇసుక నిల్వ ఉందని, ఈ ఇసుక రాబోవు 2




నెలలకు మాత్రమే సరిపోతుందని అధికారులు కలెక్టర్కు వివరించారు. ఇసుక కొరతను అధిగమించుటకు ఇతర జిల్లాల నుండి ఇసుకను బాపట్లకు తరలించి నిల్వ చేయుటకు చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రీచ్ ల వద్ద ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన టన్నుల కంటే ఎక్కువ మోతాదులో లారీలలో నింపినట్లైతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, చేతివాటం ప్రదర్శించకుండా చూడాలని, ఇసుక సరఫరా చేసే లారీలకు ఇసుక రవాణా వాహనం అని బ్యానర్లు ఉంచాలని, లారీలోని ఇసుక వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా పట్టాలు కట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను సరఫరా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, గనుల శాఖ ఏడి డి.రామచంద్ర, రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### సూపర్ సిక్స్ హామీల పేరుతో

# ప్రజలను మోసం చేసిన సీఎం చంద్రబాబు

**బాపట్ల - నవభూమి :** అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి వాటిని ఇప్పుడు నెరవేర్చలేక రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు నిట్ట నిలువునా మోసం చేస్తున్నారని మాజీ డిప్యూటీ స్పీకర్ వైసిపి ఇన్చార్జ్ కోన రఘుపతి ఆరోపించారు .పట్టణంలోని 6,7,8, వార్డుల్లో సోమవారం బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కోన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు. హామీలను అమలు చేసి అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, చేజర్ల నారాయణరెడ్డి,సయ్యద్‌పీర్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తులకు ఆటో మ్యుటేషన్



**ఒంగోలు-నవభూమి:-** ఆస్తుల మార్పునకు, అవినీతి వ్యవహారాలకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముందుగా రాష్ట్రంలోని 17 కార్పొరేషన్లలో ఆస్తులకు 'ఆటో మ్యుటేషన్' విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంతోపాటు, సమయం ఆదా అవుతుంది. ఈ విధానం ఇప్పటికే విజయవాడ నగరంలో విజయవంతం కావడంతో తొలుత అన్ని కార్పొరేషన్లలో ఆగస్టు 1 నుంచి అమల్లోకి తెస్తున్నారు. ఒంగోలు కార్పొరేషన్‌లో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేశారు. ఇప్పటి వరకు ఇలా..ఆస్తులు కొనుగోలు చేసిన తర్వాత వారి పేర్లపై హక్కులను బదలాయించడం కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ముగుస్తుంది. ఆతర్వాత కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లాలి. ఇంటి, కొళాయి పన్ను రశీదుల్లో పేరు మార్పు కోసం మార్కెట్‌లో ఆ ఆస్తి విలువలో ఒక శాతం మ్యుటేషన్ ఫీజుగా చలా నా చెల్లించి సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. సచివాలయంలో డాక్యుమెంట్లు పొందుపరచిన తర్వాత ఆర్‌ఐ, ఆర్‌వో లాగిన్‌లలో ప్రక్రియ పూర్తయి చివరికి కమిషనర్ లాగిన్‌కు చేరుతుంది. అందుకోసం రోజుల తరబడి తిరగడంతోపాటు రెవెన్యూ సెక్షన్ అధికారు లను ప్రసన్నం చేసుకోవాలి, అవసరమైతే వారడిగినంతా చెల్లించుకోవాలి. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం 14 రోజుల్లో ఈ మొత్తం ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. అయితే రెవెన్యూ సిబ్బంది ఆశీస్సుల కోసం రోజులు, నెలల తరబడి కూడా తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఆటో మ్యుటేషన్‌తో ఆ కష్టాలు తీరనున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తి బదలాయింపుతోనే అన్ని ప్రక్రియలు ఆటోమేటిక్‌గా పూర్తవుతాయి. నూతన విధానంలో ఇలా..ఆటో మ్యుటేషన్ అందుబాటులోకి వస్తే ఆస్తి కొనుగోలు చేసిన వ్యక్తి మ్యుటేషన్ కోసం కార్పొరేషన్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదు. రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తి విలువలో ఒక శాతం చలనా చెల్లిస్తే చాలు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే ఆ ప్రక్రియ పూర్తవుతుంది. రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో జరగ్గానే ఆటోమేటిక్‌గా ఆ డాక్యుమెంట్‌లు నేరుగా కమిషనర్ లాగిన్‌కు చేరుతాయి.ఆయన పరిశీలించి ఓకే చేసిన వెంటనే ఆస్తిని కొనుగోలు చేసిన యజమాని పేరుపైనే ఆన్‌లైన్‌లో మారిపోతుంది. ఇందుకు సంబంధించి ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాలేషన్ జరగాల్సి ఉంది. అందుకోసం ప్రభుత్వ శాఖ నుంచి సబ్ రిజిస్ట్రార్లు, కార్పొరేషన్ అధికారులకు మౌఖిక ఆదేశాలు అందాయి. ఈ మేరకు శనివారం ఒంగోలు కళాక్షేత్రంలో నగర కమిషనరు కె.వెంకటేశ్వరరావుఆస్తులకు ఆటో మ్యుటేషన్‌పై కార్పొరేషన్ ఆధ్వర్యంలో సిబ్బంది అవసరమైన శిక్షణఇచ్చారు.

## అతిథి అధ్యాపకుల ఇంటర్వ్యూలపై సస్పెన్స్.!





**విశాఖపట్నం-నవభూమి:-** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకుల ఎంపికకు నిర్వహించే ఇంట ర్వ్యూలపై సస్పెన్స్ కొనసాగుతోంది. దీనిపై ప్రస్తుతం వర్సిటీలో జోరుగా చర్చ సాగుతోంది. అతిథి అధ్యాపకులుగా పనిచేసే వారిని ఎంపిక చేసేం దుకు వచ్చే నెల ఒకటి నుంచి నాలుగో తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కాల్ లెట ర్స్ పంపించారు.గతంలో ఆరుగురి సభ్యులతో కూడిన కమి టీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో కాలేజీ ప్రిన్సిపాల్, విభాగాధిపతి, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్, సబ్జెక్టుకు చెందిన నిపుణుడు, ఇద్దరు ఈసీ మెంబర్స్‌తో కూడిన కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించా రు. ఇప్పుడు అదే విధానాన్ని అనుసరిస్తారా.? లేదా అనేదానిపై సందిగ్ధత నెలకొంది. ఇప్పటి వరకు కాలేజీ ప్రిన్సిపాల్స్, హెచ్‌వోడీలకు ఉన్న తాధికారుల నుంచి సమాచారం అందలేదు. దీంతో ఇంటర్వ్యూల నిర్వహణ తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో మాదిరిగా నిర్వహించే ఉద్దేశం ఉంటే ఉన్న తాధికారులు బోర్డు సభ్యులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదన్న ప్రశ్నలు ఉత్ప న్నమవుతున్నాయి. సమయం ఉన్నందున ఒకటి, రెండు రోజుల్లో కమిటీ సభ్యులకు సమాచారం ఇస్తారని పలువురు పేర్కొంటున్నారు.

## ఐదేళ్ల అరాచక వైసీపీ పాలనకు ఓటుతో రాష్ట్రానికి విముక్తి

**రాయవరం-నవభూమి:-** సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలోని రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఎన్ని ఆర్థికపరమైన ఇబ్బందులు వచ్చినా సం క్షేమం, అభివృద్ధి ఆగలేదని రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయవరం మండలం చెల్లూరు గ్రామంలో శనివారం జరిగిన పలు అభివృద్ధి ప?థకాలను స్థా నిక ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు సార?థ్యంలో మంత్రి ప్రారంభించారు. తొలుత గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం గ్రామం లో రూ.69 లక్షలతో నిర్మించే మహిళా స్త్రీశక్తిభవన నిర్మాణం, రూ.90 లక్షలతో నిర్మించే 5రహదారుల పనులు, రూ.86.40లక్షలతో చే పట్టిన జల్‌జీవన్‌మిషన్ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అనంతరం స్థానిక కల్యాణ మండపంలో జరిగిన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఎక్కడలేనివిధంగా ఐదేళ్ల వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేసిన ఘనత నాటి సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రజలు ఓటు అనే ఆయుధం ద్వారా వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిచెప్పి రాష్ట్రాన్ని కాపాడారని ఆయన అన్నారు. కూటమికి ఓటువేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ఇంటిని చక్కదిద్దే మహిళలాగా నిత్యం ఆలోచిస్తూ ఏవిధంగా రాష్ట్రాభివృద్ధి సాధించాలన్న తపనతో ఉన్నారన్నారు.

# అలసత్వానికి తావు ఉండకూడదు: కలెక్టర్



**బాపట్ల - నవభూమి :** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం అలసత్వం చూపినా సహించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి స్పష్టంగా హెచ్చరించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు నేరుగా స్వీకరించారు. అధికారులు తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిపత్రాన్ని తక్షణమే పరిష్కరించేలా పూర్తి బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా మొత్తం 200 వినతులు అందగా, పలు సమస్యలకు తన సమక్షంలోనే పరిష్కార సూచనలు ఇచ్చారు. మిగిలిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థాయిలో పరిష్కారానికి సంబంధించిన విషయాలను రాష్ట్రానికి నివేదించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సమీక్షలో బాపట్ల జిల్లా 19వ స్థానంలో నిలవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఇది జిల్లా అధికారుల పనితీరుకు ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. ఇకపై ప్రజలతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాబోయే సమీక్షలో జిల్లా స్థానం మెరుగుపడకపోతే, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏ ఒక్క అధికారిని కూడా ఉపేక్షించబోమని, తగిన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, ఆర్డిఓ గ్లోరియ, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

## నిలువు దోపిడీ



**కొండపి, నవభూమి:-** కొండపి పొగాకు వేలం కేంద్రం దళారుల పాలిట కల్పతరువుగా మారింది. అసలే గిట్టుబాటు ధరలు లేక, వ్యాపారులు కొను గోలు చేయక రైతులు బేళ్లను ఇళ్లకు, వేలం కేంద్రానికి తిప్పలేక అవస్థ పడుతున్నారు. సందట్లో సడేమియా అంటూ వ్యాపారులు, పొగాకు బేళ్లను పరిశీలించేగుమస్తాలు, ప్రైవేటు వ్యాపారులు రైతులను దోచుకుంటున్నారు.గుమస్తాల గుంజుడు వ్యాపారులు కొనుగోలు చేసిన బేళ్లను తర్వాత బేలు కట్టుకునే గుమస్తాలు పరిశీ లిస్తారు. అయితే బేలు బాగున్నా పొగాకు గ్రేడ్ మారిందని, డ్యామేజ్ అయ్యిందని, రకరకాలుగా వంకలు గుమస్తాలు పెట్టి రైతుల వద్ద నుంచి డబ్బులు దండుకొం టున్నారు. బేలుకు రూ.200 నుంచి రూ.500 వరకూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అసలే నోబిడ్ బేళ్లను వేలం కేంద్రానికి తీసువచ్చి, తీసుకెళితే బేలుకు 5 కేజీల తరుగుపోతోంది. దీంతో రైతులు గుమస్తాలకు డబ్బులు చాటుమాటున సమర్పించుకుంటున్నారు. వేలం కేంద్రంలో సీసీ కెమెరాలున్నా, గుమస్తాలు వసూళ్ల పర్వాన్ని బాహాటంగానే కొనసాగిస్తుండటం వారి బరితెగింపును తెలియజేస్తోంది.వ్యాపారులకు బేలుకు రూ.వెయ్యి పొగాకు వేలం కేంద్రానికి తీసుకువస్తున్న సన్న, చిన్నకారు రైతుల బేళ్లు నోబిడ్‌లుగా ఇళ్లకు వెళ్తున్నాయి. అయితే పెద్ద రైతులు నాలుగైదు బ్యారన్‌లను లీజుకు తీసుకుని 20 నుంచి 30 బేళ్లు వేలంలో ఉంచినప్పుడు వారితో ఆయా కంపెనీల వ్యాపారులు బేరం కుదుర్చుకుని కొనుగోలు చేస్తున్నారని మిగతా వారు ఆరోపిస్తు న్నారు. బేలుకు వెయ్యి రూపాయల చొప్పున ఫోన్‌పేలకు కొట్టించుకుంటున్నారని విమర్శిస్తు న్నారు. నిక్కచ్చిగా రైతుల పక్షాన మాట్లాడుతున్న వారి బేళ్లు కూడా నోబిడ్ అవుతున్నాయి. కాసులిచ్చిన వారి బేళ్లు వ్యాపారులు జోరుగా కొనుగోలు చేస్తున్నారని వేలం కేంద్రం పరిధిలోని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.లోపలే ప్రైవేటు వ్యాపారుల కొనుగోలు వేలం కేంద్రంలో వ్యాపారులు కొన్ని బేళ్లను నోబిడ్ పెడుతుండగా వెంటనే ప్రైవేటు వ్యాపారులు అక్కడే రైతులపై గద్దల్లా వాలిపోతున్నారు. పొగాకుకి మార్కెట్ లేదని, బేలును పదేపదే ఇంటికి, వేలం కేంద్రానికి తిప్పడం వల్ల తరుగు పోతుందని వారిని భయపెడుతున్నారు. రానుపోను ఖర్చులు అదనంగా అవుతాయని చెప్పి బేళ్లను దళారులు తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారు. అప్పటికే విసుగు చెంది ఉన్న రైతులు ప్రైవేటు వ్యాపారుల మాయమాటలకు లొంగిపోయి తక్కువ రేటుకు బేళ్లను తెగనమ్ముకుని వెళ్తున్నారు. వాటిని కొనుగోలు చేసిన వారు ప్రైవేటు లైసెన్స్‌లు బాడుగకు తీసుకుని తిరిగి వేలం కేంద్రంలో కంపెనీల తరపున పొగాకు కొనుగోలు చేసే వ్యాపారులకు బేలుకు రూ.వెయ్యి ఇచ్చి వేలంకేంద్రంలో అమ్ముకుంటున్నారు. ఈవిధంగా యథేచ్ఛగా నోబిడ్ బేళ్లను ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేసి లక్షల రూపాయల సంపాదిస్తూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు.

## గ్రేటర్‌లో చికెన్ వ్యర్థాల లొల్లి



**విశాఖపట్నం-నవభూమి:-** మహా విశాఖ నగర పాలక సంస (జీవీఎంసీ)లో చికెన్‌వ్యర్థాల సేకరణ వివాదం రోజురోజుకి ముదురుతోంది. చికెన్ వ్యర్థాలకు చేపల పెంపకందార్ల నుంచి భారీ డిమాండ్ ఉండడంతో వ్యర్థాల సేకరణకు జీవీఎంసీ నుంచి టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లతోపాటు కొందరు ప్రైవేటు వ్యక్తులు పోటీపడుతున్నారు. ఇరువర్గాలకు కూటమి నేతల అండదండలు ఉండడంతో ఒకరి వాహనాలను ఒకరు పట్టుకుని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. డంపింగ్‌యార్డుకి కాకుండా చేపలచెరువులకు వ్యర్థాలను తరలించే వారిపై కఠినచర్యలు తీసుకోవాల్సిన అధికారులు మీనేమేషాలు లెక్కిస్తున్నారు. ఇది జీవీఎంసీ కార్పొరేటర్లు, అధికారుల్లో నిత్యం వివాదాలకు కారణంగా మారుతోంది.జీవీఎంసీ పరిధిలో చికెన్ దుకాణాల నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను గెడ్డలు, రోడ్లపై పడేస్తుండడం వల్ల పారిశుధ్యలోపంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోంది. దీనిని గుర్తించిన జీవీఎంసీ అధికారులు నగరంలోని చికెన్ దుకాణాల నుంచి వ్యర్థాలను వాహనంలో సేకరించి, కాపులుప్పాడలోని డంపింగ్‌యార్డుకి తరలించేందుకు రెండేళ్లకొకసారి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగిస్తోంది. చికెన్ వ్యర్థాలను చేపల చెరువుల్లో వేయడం వల్ల చేపలు తక్కువకాలంలోనే ఎక్కువ బరువు పెరుగుతున్నట్టు చేపలపెంపకందారులు గుర్తించారు. దీంతో అనకాపల్లి, దేవరాపల్లితోపాటు ఉభయగోదావరి జిల్లాల్లోని చేపల చెరువులు యజమానులు నగరంలో చికెన్‌వ్యర్థాలను సేకరించేవారిని సంప్రదించారు. వ్యర్థాలను సరఫరా చేస్తే భారీగా డబ్బు ఇవ్వడానికి అంగీకరించడంతో కాంట్రాక్టర్లు వ్యర్థాలను డంపింగ్‌యార్డుకి కాకుండా చేపల చెరువులకు విక్రయించడం మొదలుపెట్టారు. కొన్నాళ్లు ఈ వ్యవహారం గుట్టుగానే జరిగినప్పటికీ చికెన్‌వ్యర్థాలకున్న డిమాండ్ బయటకు తెలిసింది. దీంతో సేకరణకు పోటీపెరిగింది.కాపులుప్పాడలోని డంపింగ్‌యార్డుకు తరలిస్తామని జీవీఎంసీతో అంగీకారం కుదుర్చుకున్నా చేపల చెరువులకే తరలించడంతో టెండర్లకు కొన్నేళ్లుగా పోటీపెరిగింది. వైసీపీ హయాంలో ఆపార్టీనేతలు తమ అనుచరులకు కోడివ్యర్థాల టెండర్లు అప్పగించి భారీగా ముడుపులు దండుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శకంగా టెండర్లు పిలిచి ఒక్కో జోన్‌కు ఒకరుచొప్పున ఎనిమిది జోన్లకు ఎనిమిది మంది కాంట్రాక్టర్లకు టెండరు అప్పగించారు. వీరిలో కొందరు చికెన్‌వ్యర్థాలను గతంలో మాదిరిగానే చేపల చెరువులకు విక్రయిస్తుండడంతో పెద్దఎత్తున దుమారం రేగింది. దీనిపై అధికారులు స్పందించి టెండర్లను రద్దుచేశారు. కాంట్రాక్టర్లు కోర్టుకి వెళ్లడంతో అధికారుల ఆదేశాలపై స్టే విధించింది. ఇదే అదనుగా గతంలో కోడివ్యర్థాల సేకరణలో అనుభవం కలిగిన వైసీపీకి చెందిన కొందరు నేతలు రౌడీషీటర్లను నియమించుకుని కాంట్రాక్టర్లకు పోటీగా చికెన్‌దుకాణాల నుంచి వ్యర్థాలను సేకరించడం ప్రారంభించారు. వీరికి కూటమిలోని కొందరు నేతలు అండగా నిలవడంతో కాంట్రాక్టర్లు, ప్రైవేటువ్యక్తులు రెండువర్గాలు విడిపోయారు. ఒకరి వాహనాలను ఒకరు పట్టుకుని జీవీఎంసీ గ్రూపులోనూ, కార్పొరేటర్లు, అధికారులు కలిసి ఉండే టీమ్ జీవీఎంసీ గ్రూపులోనూ పోస్ట్‌చేస్తున్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు
- అధికారులు తప్పక వసతి గృహాలను సందర్శించాలి
- జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్



**అనంతపురం జులై,28 : నవభూమి :** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డిఆర్డీఏ పిడి నరసయ్య, డిపివో సమత హాజరై ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ.... ఓవర్ హెడ్ ట్యాంకులను తనిఖీ చేసి..శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతరం సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల్లో శుభ్రత లేకపోయినా, కలుషిత తాగునీరు సరఫరా అయినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు తప్పక వసతి గృహాలు సందర్శించి వసతి గృహాలలో నీటి వసతి, ఓవర్ హెడ్ ట్యాంక్ క్లీనింగ్, వాష్ రూమ్స్, పైప్ లైన్స్ , కిచెన్ తనిఖీ చేసి సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు.ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..(1)ముదిగుబ్బ మండలం, గుంజేపల్లి గ్రామానికి చెందిన వి. సునీత బాయి ప్రభుత్వం వారు ఇంటి స్థలం మంజూరు చేసి ఉన్నారని , తాము ఇల్లు కట్టుకొనేందు వెళ్తుంటే వద్దే గంగయ్య, వద్దే రమేష్ లు అడ్డుపడుతున్నారని, న్యాయం చేయాలని కోరియున్నారు.(2) సోమందిపల్లి మండలం, పట్టుకుంటపల్లి గ్రామానికి చెందిన తన భూ వివాద సమస్యను పరిష్కరించాలని అభ్యర్తించారు.(3)బత్తలపల్లి మండల మల్యవంతం గ్రామానికి చెందిన చల్ల లోకేష్ తమ పూర్వీకుల ఆస్తులను తమ సోదర, సోదరీమణులకు సమానంగా చెందెలాగున తగు చర్యలు తీసుకోని, న్యాయం చేయాలని కోరారు.ఈ రోజు కార్యక్రమంలో పుట్టపర్తి- 77, పెనుకొండ- 55, ధర్మవరం-73 మరియు కదిరి-29 వినతులు మొత్తం 234 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

### బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో

# అధికారులు వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో అధికారులు వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై అధికారులు, బయర్లతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. బ్లాక్ బర్లీ పొగాకును ప్రతిరోజు 325 మంది రైతుల నుంచి 650 టన్నులు తగ్గకుండా కొనుగోలు చేయాలని కలెక్టర్ చెప్పారు. గడిచిన వారంలో 1,765 టన్నులు కొనుగోలు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 13 పొగాకు కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను సాగు చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకుని పొగాకు కంపెనీలు విస్తృతంగా కొనుగోలు ప్రక్రియలో పాల్గొనాలన్నారు. కంపెనీల నిర్ణయాలు, లక్ష్యాలు అధికంగా ఉండేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుతం 24 కంపెనీలు పొగాకును కొనుగోలు చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో ఐటిసి కంపెనీ 3,835 మెట్రిక్ టన్నులు పొగాకును కొనుగోలు చేసిందన్నారు. అలాగే జిపిఐ కంపెనీ 3,861 మెట్రిక్ టన్నులు పొగాకును, పిటిపి కంపెనీ 1,700 మెట్రిక్ టన్నులు పొగాకును, అలయన్స్ కంపెనీ ఒక వెయ్యి మెట్రిక్ టన్నులు పొగాకును, వి ఎస్ టి కంపెనీ 900 మెట్రిక్ టన్నులు పొగాకును, మిగిలిన కంపెనీలన్నీ కలిపి మొత్తంగా 32 వేల మెట్రిక్ టన్నుల పొగాకును రైతుల నుంచి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినట్లు వివరించారు.ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకును 4.40 లక్షల మెట్రిక్ టన్నుల వరకు నిల్వ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ చెప్పారు. మరో 2.0 లక్షల మెట్రిక్ టన్నులు పొగాకును నిల్వ చేయడానికి పొరుగు జిల్లాలలో గోదాములను పరిశీలిస్తున్నామన్నారు. పొగాకు కొనుగోలు ప్రక్రియకు రెండు నెలలు గడువు ఇవ్వాలని కంపెనీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆగస్టు 31వ తేదీ వరకు 2,500 మంది రైతుల నుంచి కొనుగోలు చేయడానికి షెడ్యూల్ ఇచ్చామన్నారు. బాపట్ల జిల్లాలో 13,777 మంది రైతుల పేర్లను యాప్ లో నిక్షిప్తం చేశామన్నారు. ముందుగా చిన్న, సన్న కారు రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. నాలుగు రోజుల్లో ఆయా కొనుగోలు కేంద్రాలలో కంపెనీలు కొనుగోలు వివరాలపై నివేదిక ఇవ్వాలన్నారు. ఆయా కంపెనీలు ప్రతినిధులు కంపెనీ యజమానులతో మాట్లాడి, పొగాకు కొనుగోలు లక్ష్యాలు మరింత పెంచేలా నిర్ణయాలు ప్రకటించాలన్నారు. ఆదిశగా అధికారులు, కంపెనీల ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. పొగాకు కొనుగోలు చేసే సమయంలో అధికారులు తేమ శాతాన్ని 20 కంటే మించకుండా పరిశీలించాలన్నారు. జిల్లాలోని గోదాములు నిండగానే సమీపంలోని గోదాములకు తరలించే ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, మార్క్ ఫెడ్ డిఎం కరుణశ్రీ, ఎస్ డి సి లవన్న, పొగాకు కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి సంబంధిత నేరాలపై

# ఉక్కు పాదం మోపాలి

- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల - నవభూమి :** సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి కోసం డ్రోన్ లను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. సోమవారం స్థానిక ఎస్పి క్యాంప్ కార్యాలయంలోని సమావేశ హాలులో జిల్లాలోని సీఐ ఆ పై స్థాయి అధికారులతో అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశంను జిల్లా ఎస్పీ నిర్వహించి, గత ఆరు నెలల్లో నమోదైన కేసులు, పోలీసులు సాధించిన పురోగతి, సాధించవలసిన లక్ష్యాల గురించి పోలీస్ అధికారులకు దిశ నిర్దేశం చేసినారు. అనంతరం గత ఆరు నెలల్లో అనేక విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను మరింతగా తగ్గించాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలన్నారు. రాత్రి సమయాలలో గస్తీ వ్యవస్థను మరింత పటిష్టపరిచి నేరల నియంత్రణ చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేసే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్క అధికారి డ్రోన్లను ఉపయోగిస్తూ అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. ఎన్ సి ఆర్ బి పోర్టల్ కి కావాల్సిన ఖచ్చితమైన సమాచారాలైన సిసిటిఎన్ఎస్ ఈ- సాక్షి, ఈ- సమన్స్ వంటివి ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఖైదీలను కూడా అవకాశం ఉన్నంతవరకు కోర్టులో వర్చువల్ విధానంలో హాజరుపరచడం వలన సమయము, శ్రమ తగ్గుతుందని తెలిపారు. అధికారులు మరింత కష్టపడి ప్రజలకు మెరుగైన సేవలందించినప్పుడే యూనిఫామ్ యొక్క విలువ పెరుగుతుందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని, వాటిని రవాణా చేసే వారి నుండి వినియోగించే వారి వరకు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నియంత్రించాలని, కేసులు కట్టినప్పటికీ తమ ప్రవర్తన మార్చుకొని వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారి వివరాలు. మొదటి త్రైమాసికంలో లోక్ అదాలత్ లో ఏకువ కేసులను పరిష్కారం చేసిన అద్దంకి సీఐ సుబ్బరాజు, రెండవ త్రైమాసికంలో లోక్ అదాలత్ లో ఏకువ కేసులను పరిష్కారం చేసిన బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ ఆర్.రాంబాబు ను, దొంగతనాల కేసుల్లో ప్రాపర్టీ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రేపల్లె పట్టణ ఇన్స్పెక్టర్ ఏ మల్లికార్జున రావు, మార్టూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు, చీరాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ సుబ్బారావు, వేమూరు సీఐ పి ఆంజనేయులు, రేపల్లె రూరల్ సీఐ ఆర్ సురేష్ బాబు లకు ప్రశంస పత్రాలు అందజేశారు. అంతేకాకుండా గత ఆరు నెలల్లో కోర్టు కానిస్టేబుల్ గా ఉత్తమ ప్రతిభ కనబరిచి నేరస్థులకు శిక్షలు పడటానికి కృషిచేసిన మార్టూరు కానిస్టేబుల్ కిరణ్, బాపట్ల రూరల్ కానిస్టేబుల్ శివయ్య, చిన్న గంజాం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, రేపల్లె పట్టణ కానిస్టేబుల్ కరీముల్ల, బల్లికురవ కానిస్టేబుల్ నాగార్జున లను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంస పత్రాలు అందజేసినారు.







## బెల్టుషాపులు, అక్రమ మద్యం రవాణాను నిరోధించాలి



**అమలాపురం, నవభూమి:-** ప్రభుత్వం నిర్దేశించిన లైసెన్సులు మంజూరు చేసిన వారే మద్యం దుకాణాల ద్వారా విక్రయాలు చేపట్టాలి తప్ప, నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నిర్వహించకుండా పటిష్ట చర్యలను ఎక్సైజ్‌శాఖ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలోని సర్కిల్ ఇనస్పెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ఆరు సర్కిళ్ల పరిధిలో 146 మద్యంషాపులు, పది బార్లు, ఒక టూరిజం రెస్టారెంట్, బారు ఉన్నాయని, వీటిలో సమయ పాలన ప్రకారం మద్యం విక్రయాలు నిర్వహించాలని సూచించారు. అక్రమ మద్యం, కల్తీ మద్యం విక్రయాలు, రవాణా జరగకుండా పటిష్టంగా నిరోధించాలన్నారు. అక్రమ మద్యం తయారీ, రవాణాను నిరోధించాలని కలెక్టర్ కోరారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారులు సారాతయారీదారులు, అక్రమ మద్యం తయారీదారులపై ప్రత్యేక దృష్టి సారించి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. మద్యం లైసెన్సు దుకాణదారులు షరతులు ఉల్లంఘించకుండా వాటిని పాటిస్తున్నారో లేదో తనిఖీలు చేయాలన్నారు. మద్యం అమ్మకం ద్వారా వచ్చే పనులు వసూలుచేసి కల్తీ మద్యం, అక్రమ మద్యం రవాణా, అమ్మకాలను పూర్తిగా అరికట్టాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకు మాత్రమే మద్యం విక్రయాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులపై ఉందని కలెక్టర్ ఆదేశించారు. నవోదయం 2.0 కార్యాచరణను బలోపేతం చేసే లక్ష్యంతోనే పనిచేస్తున్నట్టు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రసాద్ తెలిపారు. అల్లవరం మండలం కొమరగిరిపట్నంలో లూజు మద్యం తయారీదారులు, విక్రయదారులపై కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నట్టు తెలిపారు. సమీక్షలో జిల్లాలోని ఎక్సైజ్ సర్కిల్, స్వాడ్ ఇనస్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.సంతృప్తి స్థాయిలు పెంచాలి..కోనసీమ జిల్లా పరిధిలోని నాలుగు ఆర్టీసీ డిపోల మేనేజర్లతో శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ మహేష్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. ప్రజాసంతృప్తి స్థాయిలను నిత్యం ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం పరిశీలిస్తుందని, ఆ దిశగా ఆర్టీసీ సేవల్లో ప్రజలు సంతృప్తి స్థాయిని మెరుగుపరచాలని డిపో మేనేజర్లకు సూచించారు.

## పేదల కడుపు కంది..నది!



**కాకినాడ నవభూమి:-** చాలా కాలంగా పేదింటికి కందిపప్పు దూరమైంది..గత వైసీపీ ప్రభుత్వంలో కందిపప్పు సరఫరా నిలిచిపోయింది..ఆ ప్రభుత్వంలో ఇచ్చినా అరకొరగానే ఉండేది.అయితే కూటమి ప్రభుత్వంలో కందిపప్పు తప్పనిసరిగా సరఫరా చేస్తారని అంతా ఆశించారు. అయితే అదీ నిరాశగానే మారింది. ఎందు కంటే గత నాలుగు నెలలుగా రేషన దుకాణాల్లో కందిపప్పు పంపిణీ జరగడం లేదు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 15 లక్షల రేషనకార్డులు ఉన్నాయి. కాకినాడ జిల్లాలో 6 లక్షల 54 వేల రేషనకార్డులు ఉన్నాయి. వీరికి నెలకు 300 మెట్రిక్ టన్నులు కందిపప్పు కేటాయించాలి. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో 3 లక్షల 75 వేల రేషనకార్డులు ఉన్నాయి.వీరికి 200 మెట్రిక్ టన్నుల కందిపప్పు కేటాయించాలి.తూర్పుగోదావరి జిల్లాలో 5 లక్షల రేషన కార్డులు ఉన్నాయి.వీరికి 300 మెట్రిక్ టన్నులు కావాలి. మొత్తంగా మూడు జిల్లాలకు కలిపి 800 మెట్రిక్ టన్నులు కందిపప్పు పంపిణీ నిమిత్తం ప్రభుత్వం సరఫరా చేయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత కాలం క్రమం తప్పకుండా కందిపప్పును ప్రజా పంపిణీ వ్యవస్థలో అందజేసింది. కానీ నాలుగు నెలలుగా కం దిపప్పు సరఫరా నిలిచిపోయింది. అమరావతిలో కంది పప్పు టెండర్లు ఖరారు కాకపోవడంవల్ల సరఫరా నిలిచి పోయిందని అధికారులు అంటున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ చౌకధరల దుకాణాలకు ఎప్పుడు సరఫరా అవుతుందో చెప్పలేక పోతు న్నారు. రేషన దుకాణాల్లో కిలో కందిపప్పు రూ.67కే లబ్ధిదా రులకు పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కె ట్‌లో కిలో రూ.100 నుంచి రూ.110 వరకు ధర పలుకుతోంది. ఆగస్టులోనైనా పంపిణీ జరుగుతుం దని లబ్ధిదారులు ఆశగా చూస్తు న్నారు. వచ్చే నెలలో కూడా కందిపప్పు సరఫరా అయ్యే పరిస్థితి కనిపించడం లేదని అధికారులు అంటు న్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఒక నెల కంది పప్పు ఇస్తే రెండు నెలలు కోత విధించేవారు.కూటమి ప్రభు త్వం వచ్చిన తర్వాత క్రమం తప్పకుండా పంపిణీ చేసినప్పటికీ నాలుగు నెలలుగా కంది పప్పు సరఫరాకావడంలేదు. కాకినాడ జిల్లా సివిల్ సప్లయిస్ కార్పొరేషన మేనేజర్ దేవుల నాయక్‌ను సం ప్రదించగా ఈ నెల కంది పప్పు కేటాయింపులు జరగలేద న్నారు. దీంతో ఆగస్టులో అందే పరిస్థితి కానరావడంలేదు.

## అలజడిని..ఆపేసీ!

**అమలాపురం నవభూమి:-** బంగాళాఖాతం సముద్ర తీరంలో అలజడులు ఉత్పన్నమైనప్పుడు సమీపంలోని సారవంతమైన భూములను సముద్రపు కెరటాలు తరచూ ముంచెత్తుతున్నాయి. దీని కారణంగా పంట పొలాలు ఉప్పునీటి కయ్యలుగా మారిపోతున్నా ఎవరూ పట్టించుకోలేదు. దాంతో తీర ప్రాంత గ్రామాల్లో ఉన్న రైతులే చందాలు వేసుకుని పంట పొలాలను సంరక్షించుకునే పనిలో పడ్డారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా.. సముద్రంలో ఆటుపోట్లు ఏర్పడినా కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడి తీరప్రాంత భూముల్లోకి ఉప్పునీరు భారీగా చేరుతోంది. దాంతో సఖినేటిపల్లి మండలంలోని తీర గ్రామాల్లో ఏకంగా సముద్ర ప్రవాహం తమ పొలాల్లోకి చొచ్చుకు రాకుండా భారీగా గట్లను రైతులే స్వచ్ఛందంగా నిర్మించుకుంటున్నారు. సఖినేటిపల్లి మండలం అంతర్వేది, అంతర్వేది దేవస్థానం ప్రాంతంలో ఇప్పటికే సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేర భారీగా గట్లను నిర్మింప చేశారు. మరికొన్ని రోజుల్లో కేశవదాసుపాలెంలో కూడా సముద్ర తీరం వెంబడి గట్టు నిర్మాణానికి రైతులు ముందుకొస్తున్నారు. పది అడుగుల ఎత్తున ఇప్పటి వరకు సుమారు 8 కిలోమీటర్ల మేర అంతర్వేది, అంతర్వేది దేవస్థానం గ్రామాల్లో భారీగా గట్లను నిర్మించారు. తీర ప్రాంత భూములను ఉప్పునీటి బారి నుంచి రక్షించుకునే ప్రయత్నంలో విజయవంతమయ్యామని ఆయా గ్రామాల రైతులు చెబుతున్నారు. ఇదే స్ఫూర్తితో పక్కనే ఉన్న కేశవదాసుపాలెంలో కూడా సముద్ర తీరం వెంబడి గట్టును నిర్మించుకోవడం ద్వారా భూములను సంరక్షించుకునేందుకు రైతులు చర్యలు తీసుకుంటున్నారు.